# గోడ

అల్లం రాజయ్య

## 1

"ఆ లంజకొడుకును సీకట్ల తన్నంది ఎల్లెటట్టులేదు" అన్నడు రాగెంటికెల అంజిగాడు– అంజిగానికి రాగెంటికెల కింద తాటికాయంత గుండున్నది– గుండుకు మిలమిల మెరిసే రెండు కండ్లున్నయ్. (ఇప్పుడు గ కండ్లల్ల చెప్పరానంత కోప మున్నది.) కండ్ల కింద చప్పిడి ముక్కు– దానికింద నిక్కబొడిసిన మీసాలు– వాటి కింద కప్పలాంటి నోరు– నెల నుంచి మంగలి కత్తెరుగని గడ్డం– దాన్నిండ మట్టి ఉన్నయ్– అవ్వన్ని అతికిన అల్లనేరడు పండు రంగు అయిదడుగుల అయిదించుల సెత్త సుత ఉన్నది– దానికి సినిగిన గుడ్డపేగు అడుక్కున్న అంగిపేగు ఉన్నయ్– ఆడు నిలుసున్న కాడికి సరిగ్గా యాబయి గజాల దూరంల కూలడానికి తయారుగున్న గుడిసె ఉంది– గుడిసెల సీల్లాడి సరిగ్గా అయిద్దినాలే అయిపోయిన పెండ్లాం ఉన్నది– పెండ్లాం పక్క కుక్కి మంచంల నారపేడసొంటి పిల్లొకతి రొమ్ము చీకుతంది. మంచమ్మీన కుడిసెయి మలుసుకుని పండుకున్న సదరు అంజిగాని పెండ్లాం సత్తెమ్మ ఎందుకనో ఏడుత్తంది ఎక్కెక్కిపడి.

"ససరాదుర ఉచ్చిలోడా ! అడేమొ రేపోమాపో బల్లదోసరో మరేందో తెచ్చి గుడిసెలు సత్తెనాశిడం సేసెటట్టున్నది– మీరేమొ నోటి కచ్చినట్టు కాన్ది పోన్ది ఎల్లగక్క తండ్రు" బొరుగడ్డం దూదేకుల పీరుసాయెబు కసురుకున్నడు.

---

నీతితో వుంటారు, కట్టుగా వుంటారు– దయతో మెలగుతారు, ముఖ్యంగా అంతా ఆప్తులుగా బతుకుతారు.

కొమురయ్య తప్ప అందరూ హైద్రాబాద్ బయలుదేరారు– వీరు వెళ్ళిపోయిన కొద్ది దినాలకే హైద్రాబాద్‌లో స్టేట్ కాంగ్రెస్ ప్రథమ సత్యాగ్రహం ప్రారంభమైంది.

ఇంతలో రాంభూపాల్‌రావు శిక్ష ముగిసి దిమ్మగూడెం చేరుకున్నాడు– వచ్చీ రావడంతోనే అధికార వర్గానికి అండగా నిలిచి గ్రామ ప్రజలపై అధికారం చేయడం సాగించాడు– గ్రంథాలయం మూతపడ్డది– వెంకటేశ్వరరావు ఇంటిలో పోలీసు నాకా పెట్టించాడు రామభూపాల్‌రావు.

. వెంకటేశ్వరరావు డిక్టేటర్‌గా బషీర్, కంఠీరవం, పరంధామయ్య, విజయదేవ్ అనుచరులుగా ఒక దళంగా సత్యాగ్రహం చేసి నిర్బంధింపబడ్డారు.

[వచ్చే సంచికలో 'ప్రజల మనిషి' నవలలో ప్రజా చైతన్యానికి యిరుసు – భూమి సమస్య]

సాకలి అంతడు "నిచ్చమే- నిచ్చమే...." నన్నడు.

"మరైతే ఏంజెయాల్నో ఇగురంగ జెప్పు. మంచోనివో సెడ్డోనివో లపతికి సంపతికి పెద్దదిక్కు నువ్వేనాయె" అన్నడు కుమ్మరి ఎంకటిగాడు.

పీరుసాయెబు కాసేపు కండ్లు మూసుకున్నడు- పిటపిట సదివిండు ఆకసానికి మొక్కిండు- "ఇగో ఇయ్యాల్ల గిదే కాళ్లమీన దొరింటికిబొయి మన కదుపు నొప్పేందో సెప్పుకుందాం...."

"మల్ల మల్ల సెప్పేదేంది రా సంగం...." పానుషాపు బుచ్చమ్మ పాను బుక్క నిండ బెట్టుకొని కసురుకున్నది.

"మల్లమల్లగాదు, లచ్చసార్లు జెప్పాలె- ఇంటన్నావే- ఎవారమంటే అకులు గట్టు డనుకొంటన్నవ- అడు కొండనోంటోడు- మనం ఎలుకలం- అని సుట్టూత సర్కారు బలగమున్నది- మల్ల మాట్లాడ్తె నాత్రి గుడిసెల కింత అగ్గి తలుగబెట్టిచ్చి, కాలిపోయినయ్ ఇంకోకాడ కట్టుకొమ్మంటే అనికి ఎదురేమున్నది? వారీ మన సేతులు బండకిందిరికినయ్- ఉపాయంకొద్ది తామూలుగ ఎవని సెయ్యి అడు గుంజుకోవాలె- మోరుదోపేశాలేత్తె ఏల్లే తెగిపోతయ్...."

"గిన్ని సేతులిరికినంక బండెత్తి అవతల పారెయ్యచ్చుగ" అన్నడు మోటారు కార్ఖాన క్లీనరు పన్జేసే రాములు.

"ఏపాటి బలిజమున్నదో ముంగట సూయించేరు.... అగు- జెర సైసుండిరి- అంతదాకత్తె మల్ల అడ్డమేమున్నది-" పీరుసాయెబు సేతులూపిండు.

రోడుపక్క కుంటి ముసలోడు సిలుంబట్టిన తీగల తంబుర్రి 'కిన కిన' లాడిచ్చు కుంట పాటందుకున్నడు:

"ఇల్లు ఇల్లాని జగమెల్ల దిరిగేవు
ఇల్లేది పిల్లేది సిలుకా....
గాలి వాన వచ్చి గుడిసెగిరిపోయింది
గోడుగోడున గోల పెట్టి పలమేమే!
పంచ వన్నెల రామసిలుకా...."

కుక్క మొదటి గుడిసెముంగట ఎనుక కాల్లమీన కూసుండి మొగులుకు మొఖం జేసి ఒక్కతీర్గ ఏడుత్తంది.

593

పోలీసు ఠానాలో పది గంటలు కొట్టిండ్రు....

"గింత నాత్రి తాగుంటడో, తడిసుంటడో రేప్పొద్దుగాల...." పీరిగాడు అను క్కుటకట్టె పొడుసుకుంటచ్చి అన్నడు.

"రేప్పొద్దు పొడిసేటాల్లకు మన గుడిసెల సుట్టాత పదారిగోడ కడుతడు– ఇవ్వారకే బేస్‌మిట్ లేపి కూసున్నడు– సుతార్లు, కయికిలోల్లు అచ్చినంక మనం లబలబ మొత్తుకున్న ఆని పని ఆడు సేయిత్తడు–" అంజిగాడు....

మరి కాసేపు ఎనకముందూ గుంజీస లాడిండ్రు– ఎవలన్న మన ఎనుక నిలబడే టోల్లున్నరా? అని సూసుకున్నరు– గరీబోని పచ్చం గరీబోల్లు తప్ప ఎవలుండరని సముదాసపడ్డరు– పార్టీవోల్ల సంగతి సెప్పుకచ్చిండు క్లీనరు రాములు– మళ్ళ ఆళ్ళు సెప్పిన మాటలు సుత సెప్పుకచ్చిండు– ఎన్ననుకుంటేంది? అన్నీటి సారాయమొక్కటే నని తీరుమానించుకొని పదంటే పదనుకున్నరు– గట్ల తలోమాట మాట్లాడుకుంట దొరింటి ముంగటి కచ్చిండ్రు.

ఇంటి ముంగటి కావలోడు (గూర్ఖా) కుక్కతీర్గ 'గుర్....గుర్....' మన్నడు– అయిన ఆళ్ళంత ఊకుండలే– లొల్లి ముదిరిపోయింది.

సలీగ గప్పుడే దొర సువ్వతీర్గున్న ఇనుప్పుల్ల (ఫోర్కు) కుడిసేత పట్కోని ఏయించిన కోడి తొడకు కుచ్చుతండు– అయినె పేరు కిట్నారావుదొర– అతని నెత్తిమీన గాలిపంఖ గద్దతీరుగ తిరుగుతంది– అతని ముంగటి బల్లమీన గద్దకాల్లమీన నిలుసున్నట్టుగ పీసున్నది– గదాంట్లైది గిలాసల పోసుకుంట మెడకాయెత్తి గద్ద నీల్లు తాగినట్టుగ గుటుకలేత్తండు– గ దొర కండ్లు గద్దకండ్ల తీర్గ సిన్నగున్న బడే తేజ్‌గున్నయ్– అయినె సేతులేల్లు గద్దగోళ్ళతీర్గ కొశ్శెగున్నయి– అయినె ముక్కు నిచ్చెంగా గద్ద ముక్కే– అయినె అచ్చం గద్దతీర్గున్న ఎందుకనో పాయిరాలంటే మోజుపడ్తడు– (గద్దలకు పాయిరాల మీన్నే గద మోజు)– అయినె అప్పుడప్పుడు నవ్వుకుంట సాయితకాల్లతోనంటడు: "నేనే గీ భారద్దేశానికి రాజయ్యేదుంటే। మూడురంగుల జెండామీని సెక్రం తీయించేసి గద్ద గుర్తేయించుత...." గంతపని గాకున్న గద్దను జాతీయపచ్చే మరే పచ్చిగనో చేసేత్త నంటడు– మల్ల పబ్బిలీకులకత్తె సిలుకలా పలుకుతంటడు– "గరీబోల్లంటె పంచ పానం అంటడు– మొన్నీమద్దెన్నే గరీబోల్లకు బంజెర్లు, పరంబోకులు పంచాల్నని పేపర్ల మొత్తుకున్నడట– ఆవలిమొన్న తనున్న సిన్న పట్నంల (అటు పల్లె కాదు ఇటు పట్నం కాదు) బీదబిక్కోల్లకు ఇండ్ల జాగాలు మంజూరు చేయాల్నని మంతిరిగారికి కాయితం రాసి పంపిండట– అట్లట్ల 'పజాసేవ' సేసుకుంట ఊలుబట్టి

594

ఏ పారిటీ పజాసేవలుంటే ఆ పారిటీల తిరుక్కుంట, సిన్నకొత్త కర్పుగాని సిర్నవ్వ నవ్వుకుంట సదరు కిట్నారావు దొరవారు ఎలిగిపోంగ....

"అయ్యా ఆడు నా గెట్టు జరిపిండు దొరా !"

"గట్లనా నేం బిలిసడుగుత పో...."

"అయ్యా ఆడు నా పెండ్లాన్ని చెయిబట్టిండు బాంచెన్ !"

"నేం బిలిసడుగుత పో...."

"ఫలాని పోసిరెడ్డిదొర అన్నాయెంగ నా గుడిసె పీకేసిండు–"

షావుకారి, అమీను కచ్చీరు, తాసిల్దారు, సెక్కాగు కోపను, ఇంటి పన్ను మున్సిపాలిటోడు, ముండలోడు, జమేదారు.... గిట్ల అందరిమీన పిరాదులు దొరింటడు– అందరికీ గదేమాట "పిలుసడుగుత పో...." గిట్టనే పంచాతులు తెంపుతడు– గట్లనే మేడలు గట్టిండు– బియ్యం మిల్లు బెట్టిండు– సౌకదుకానం బెట్టిండు– సార దుకానం బెట్టిండు– లారీలు గొన్నడు– గియ్యాన్నెందుకు, కిట్నారావు దొరంటే ఊడలు దిగిన మర్రి.

"కొంచెం కడక్‌గుండాలే భాయీ" ఆయన్ను జూసి సాటోల్లు సలా జెప్పుతే....

మల్లగదే సిర్నవ్వ.... కిట్టమూర్తి నవ్వ.... గాంధీ మారాజు గారువాల నవ్వ– "దొరతనం నిలుపుకోవాలంటే దోరాస్తే.... ఒకటి భయపెట్టి– ఆ కాలం ఎల్లిపోయింది. రాజులు రాజ్జేలు గంగల కల్సిపోయినయ్– అట్లా ఇప్పుడు పన్జేయించుకోలేవు– రెండోది నుచ్చుకొట్టి–" తతిమ్మాది దొర చెప్పడు– గదే అయినను పైకితెచ్చింది....

అగో గసొంటి కిట్నారావు దొరకు గద్దబాగ్రిండి సీసల బల్లచ్చినట్టుగ పెద్దరువాజ కాడ లొల్లి ఇనచ్చింది– కోడిబొక్క గొంతికెలిరికీనట్టుగ సరాయించిండు....

గట్లనే మేడమీన్నుంచి పెద్దరువాజ కాడికి పారజూసిండు.

గూర్ఖా రెండు సేతులతోని బాణాలుకొట్టే అర్జునునితీర్గ జనంమీన చేతులు తిప్పు తండు– మాటల్లేకుంట మొరుగుతండు.

"లంజకొడుకులు రానే వచ్చిండ్రు" అనుకుంట మేడ దిగచ్చిండు.

"టాపా ఆనేదో బిచారొంకో...." ముద్దుముద్దుగ అన్నడు దొర.

టాపా గుర్రుగా చూసి తోక మలుసుకొని ఎల్లిపోయిన కుక్కతీర్గ కూకుండే బల్లకాడికి నడిచిండు.

595

జనం బిలబిల లోపలికచ్చి పబ్బతులు బట్టి దండాలు బెట్టిండ్రు.

గడ్డపు పీరుసాయెబు ముంగటికి జరిగి మూడుసార్లు మొక్కిండు–

"అయ్యా దాంచెలం– తమరు ఎయిరొల్ల జెద్రులు– మీకే కాలిరిగిన లెక్కగాదు– తమరు మోటార్ల కార్ఖాన పెట్టుకుంటే మేం కాదనం– మా అసొంటి గరీబోల్లకు గింత నౌఖరన్న దొరుకుద్ది. కని– ఈడ మా తాతల తండ్రుల కాన్నుంచి ఉంటన్నం– గీ ఊళ్ళే ఏడ సూసిన గజాన పదిహేను రూపాలున్నది భూమి ధర. గిన్నేండ్ల బట్టి కొట్టిపోసుకుంటాంటే కడుపుకే సాల్తలేదు– గ గుడిసెలు రేపోమాపో కూలిపోయే టట్టుగున్నయ్– గయే మంచిగ సేసుకోను తాఖత్ లేదు. ఎల్లువాన్ లేనోల్లం– గిప్పుడు పీకి పారేత్తసంటే గీ అగ్గెనగాండ్ల ఏడబోదుము?"

దొర సాయెబును చూసి దొంగ చిర్నవ్వొకటి నవ్వేసిండు.

"సాయెబు, గవర్నమెంటు ఏమంటందో ఇన్నవా? కార్ఖానాలు పెట్టమంటంది– టీదోల్లకు ఉద్యోగాలు ఇయ్యిమంటంది– మీ గుడిసెల అడుగు భూమి నాది– పట్టానాదే– ఏదో ఇన్నేండ్లు గ భూమితోని నా కవసరం పల్లే, ఎదో గరీబోల్లని ఉండనిచ్చిన.... గిప్పుడు...." దొర మరింక కష్టంగా అన్పిచ్చో ఇష్టం లేకనో మాట్లాడలేదు.

"పట్టానో పరంబోగో మాకేమెరుక దొరా? సానేండ్ల బట్టి ఉంటన్నం– నా కండ్ల ముంగద్నే తమరు ఈడికచ్చిండ్రు– మాటోటట్టుగనే గుడిసేసుకున్నరు."

"గదే సాయెబు– నేననేది గదే– నేం దాన్ని కొన్న...."

"ఎవడమ్మిండో? ఎవలికెరుక దొరా? గ అంజిగాన్ని సూడుండ్రి దొరా! అని పెండ్లాం పచ్చి బాలెంత– గ పోసిగాన్కి గంపెడు తుక్కు.... రెక్కలు సల్లబడ్డ ముసల్ది నేను ముసలి పచ్చులం."

"గయ్యన్ని నాకెందుకు? నేను మిమ్ముల్ని కొట్టిన్నా తిట్టిన్నా? పారీ! నొయ్య కుంట గిదీ సంగతని సెప్పుతన్న– నా భూమి నాకిడిసిపెట్టుండ్రి అంటే మధ్యన గీ ఏడుపెందుకు?

"కొట్టన్నా.... తిట్టన్నా.... మీక్కోపమత్తే ఆ పని జేయిండ్రి కని మాకు నిలువ నీడ లేకుంట జెయ్యకుండ్రి–" పీరుసాయెబు అరుగు తంతెలకు మొక్కిండు.

"చేసిండు కూకున్నడు– మందసడు, మాకనడవోయ్.... !" పందిల నుంచి బుచ్చమ్మ.

596

"గీ రాత్రిం రాయబారాలు– సంగతైతె గది– అటెన్క మీ యిట్టం...." అని దొర లేసిపోయిండు.

అక్కడున్నోల్లు ఒకల మొఖం ఒకలు నూసుకున్నరు– గ ఇట్లమేందో అళ్ళం దరి కెరికే....

"ఇగేం జేత్తవో సెయ్యి సాయెబు– కట్లపామోల్గె కుట్టిండు– సరసర ఎల్లిపో యిండు–" రాములు ముఖమంత నెత్తురు ఎగజిమ్మంగ అన్నడు.

పీరుసాయెబు ముఖంసుత ఎర్రబడ్డది– పెదువులు అనుకుతన్నయ్– "యా అల్లా! గుడిసెలు కూలగొడ్తడు–" అన్నడు ఆకాసానికి చేతులెత్తి మొక్కి.

"ఇగ అల్లా అడ్డంరాడు– తిరుపతెంకటేశడు అడ్డంరాడు– వానవ్వ ఏంజేత్తదో సూడాలె–" అంజిగాడు రాగెంటికలు ఎగదువ్వుకున్నడు.

అందరెల్లిపోయిండ్రు....

కిట్నారావు మేడమీన్నుంచి సూత్తనే ఉన్నడు.

అటెనుక ఏవలనో పిలిసిండు– ఆ ఎవలో బయటి కురికున కాసేపటికి మాదిగి గడ్డం పోసిగాన్ని దప్పుతోటి పట్టుకచ్చిండు.

"వారీ, పోసిగ! సర్వే నెంబరు 87 భూమి క్రిష్టారావు దొరగారిది– రేపొ ద్దటి వరకు ఎవల గుడిసె వాళ్ళు తీసేసుకొని జాగా ఖాళీ చేయవలసిందిగా క్రిష్టారావు దొర ఇందుమూలకంగా జెప్పుతండు– లేని పక్షన దొరవారే స్వయాన కల్పించుకొని పీకించివేయగలడని హెచ్చరిక చేయిస్తున్నడు–" అని చాటింపేయిమని చెప్పిండు.

దప్పు పట్టుకున్న పోశడు నాలె సూపులు సూసుకుంట ఉలుకలే, పలుకలే–

"ఏందిరా లమ్డికొడుక– ఏమయ్యిందిరా? ఇగో తీస్కపో–" జేబుల నుంచి అయిదురూపాల లోటు తీసి యియ్యబోయిండు.

"దొరా తమరు దొరలు కాదనను, కని పచ్చులసోంటోల్లం– గిప్పుడెల్లగొడ్తె ఏడబోదుము?"

"అసి లంజకొడుక ఇందాక నువ్వు వచ్చినవా?"

"అవును బాంచేన్– నాది గండ్లనే...."

"చత్ లంజకొడుక.... నడువ్...."

597

## 2

తెల్లవారింది.

సుతార్లు సుత్తెలు, తాపీలు, మెట్నాలు, దారపుగుండ్లు, సులుపు సెక్కలు మొత్తం సరంజామాతోని రంగంలకు దిగిండ్రు– కూలోల్ల సేతుల్ల సిమెంటు తట్టలు చకచకా మారినయ్. ఇటికెలకు కాల్లచ్చినయ్– సిమిటి సంచుల కుట్లు పటపట తెగినయ్– లారీలు ఇసుక మోసుకత్తన్నయ్– గుడిసెలోల్లు ఇచ్చొంత్ర పదేటాల్లకే గోడలు లేత్తన్నయ్– సుట్టు గిరేసుకుంటున్నయ్.

ఆ వాడలున్నోల్లంత కూలోల్లే– గందుకనే గ వాడ ఊరు కొసకున్నది– ఏడి నుంచి పారొచ్చినోల్లో– కడుపుసేత పట్టుకొని ఏ ఊరు తరుముతే ఉరికచ్చినోల్లో? ఎప్పుడచ్చిండ్రో? గ సిన్న పట్నం తొలుదొల్త గుడిసెల ఊరుండం గచ్చిండ్రు– అచ్చినంక ఊరు పట్నమైపోయింది.

అందుక్కారణం ఆ ఊరి గుట్టకు సిమిటి రాయి ఉన్నదని తెలిసి బొంబాయి సుంచచ్చిన దొరలు సిమిటి కంపెనీ కట్టిండ్రు– ఆ ఊరి పొలిమేర్ల సిక్కటి సుక్షల్దాక పెరుగున్న అడివున్నదని బిర్లా ఇంకో కాయితం కార్ఖాన గట్టిండు– గ అడివి కట్టె కోసం మరెందరో అచ్చిండ్రు– అన్నిటిని మించి రైలు టేషనున్నది గ ఊరికి– ఆ ఊరు సుట్టు పక్కల బొగ్గు బాయి లున్నయి మరి....

కిట్నారావు ఉన్నొల్లె అయిదెకరాలమ్ముకొని నౌఖరికోస మచ్చిండు– నౌఖరికి మార్వాడి సేటు అడ్లగిర్నిల సేట్‌దారుగ కుదిరిండు– అదీ చేసిండు కొన్నేండ్లు– అక్కి న్నుంచి కట్టెల ఏపారంల దిగిండు.... గండ్ల గుడుక మార్వాడి సేటే దించిండు– మార్వాడిసేటు మంచిగున్నోడు మంచిగనే గుటుక్కుమంటే కన్నకొడుకు తీర్గ ఏడ్సిండు– కట్టెల ఏపారంల పెట్టింది ఇరువై వేలని మార్వాడి ఎనుకున్నోల్లకిచ్చిండు– తను కొట్టేసినదెంతో తనకే తెలువలే– అగో గట్ల (అదుర్టం కలిసచ్చి) పెరుక్కుంటచ్చి గ సిన్న పట్నం నిండా వాడవాడ ఊడలు దించిండు– ఊడల మర్రి కింద మరింక ఏ మొలుక బతుకద్దుగదా!

గందుకనే ఇంటాగ్గెల ఓ లారీల మరమ్మత్తు దుకాణం (రిపేరింగు వర్కుషాపు) పెట్టాల్ననే బుద్ధిపుట్టింది– అందుక్కారణం పెద్దకొడుకు ఇంజినీరు పాసు కావుటమే.

గిట్ల గోడలు లేసిపోతంటే గుడిసెలోల్ల పాణాలు పైపైన్నే లేసిపోయినయ్– అరుసుకుంట ఏడుసుకుంట సర్కారాఫీసుల సుట్టు దిరిగిండ్రు– పనిలేని లీడర్లంత

దొర కెతిరేకమున్న లీదర్లంత "గిది నిక్కచ్చిగా అన్నాయెం" అన్నరు, అని ఊకున్నరు. ఆ మాట అక్‌బార్లల్ల చూసుకొని సంబురబడిపోయిండ్రు- రాములు మాటమీన గుడిసె లోల్లు పెడీపెడీన అరుసుకుంట ఊరేగింపు తీసిండ్రు.

ఎవరేమనుకున్నా ఎన్ననుకున్నా గుడిసెలు సర్వే నం. 87 లో ఉండటం తగదంటే తగదని సర్కారువారు గుడిసె గుడిసెకు ఓ కాయితం ముక్క అందించిండ్రు.

గుడిసెల సుట్టు గోడలైతే లేసిపోతన్నయ్- మరింక బుల్‌డోజర్లు రావుటమే ఆలిశ్యం- ఇగ అదచ్చిందంటె గుడిసెలు నేలమట్టం కావుటమే తరువాయి....

అగో గక్కన్నే 'కథ అడ్డం తిరిగింది'- అంజిగాడే అడ్డం తిరిగిండు. ఆడు అడ్డం తిరుగకపోను, పొడుగు పెరక్కపోను- అసలు సంగతేంటంటే....

గోడలు పురాగ లేసినంక ఓ దినం అంజిగాడు గుడిసె ముంగట గడంచలో ఎల్లెలుకల పంది సుక్కల్ను సూత్తండు- ఆని కండ్లయితె సుక్కల్ని సూత్తన్నయి గని ఆని మనుసుల కిట్నారావు పలుసటి ఎంటికల తలకాయ, గద్దముక్కు, గద్ద కండ్లు కన్పడ్తన్నయ్.... అటెన్క కొత్తగోడ కన్పడ్తంది.

ఊరులుకు మగ్గిపోయింది- పెద్దరోడు మీన లారీలు అప్పుడోటి ఇప్పుడోటి జర్రి జర్రి జారిపోతన్నయ్.

"పీనవ్వ అన్నంత పన్జేసింది- ఏలి ముద్దెర్లేసి కాయితాలు పట్టోని సాయెబు, రామడు, తను- కచ్చేర్లన్ని తిర్గి తిర్గి ఏస్టచ్చింది- ఎవడు మొఖాలు సూల్లేదు- ఏ లంజ కొడుకు మీ కడుపునొప్పేందని మందలియ్యలేదు. ఓట్లప్పుడు గీ లంజకొడుకే ఇంటింటికి తిర్గి సెప్పె. ఆదెవడో దొరోడె గెలిసిండు. ఆడు ఈని బావేనట. గెలిసిన గాడ్ది కొడుకు మల్ల ముఖంసూపెడితె ఒట్టు- సభల పావురం కారంగ చెప్పిండు- అది జేత్తనన్నడు ఇది జేత్తనన్నడు- వాని తాడు దొంగ.... మీసాలపోతు అమీనుగానవ్వను.... అదైతే మీని మీని కురికచ్చింది- "మీ వాడల కమినిట్లోల్లు మీటింగులు పెడ్తండ్రట- బొత్తిగ భయం భీతి లేదుర్ర- ఏషాలేసి దొరలు గిరలని పాటలు పాడిండ్రట- లంజ కొడుకులాలా ధూమ్కెన బతుకబుద్దయిత లేదుర్ర...." గిసొంటి లంజ కొడుకులకు ఆశ్నె మొగలు- లమ్డికొడుకులకు ఆళ్ళపేర్జెప్పుతె నిదరల ఉచ్చ బడ్తది- కని అమీను లంజకొడుకన్న ఇనద్దా। అని శంపాదన అన్ది- ఊరు గాలి పోతే పేలాలు గావాలె ఆనికి- అవ్వ బెట్టదు, అడుక్క తిననియ్యదు- జబర్దస్తీ సెయ్యద్దు- అమీనుగాడు రాడు- అందరు బాంచెనని దొరోనింటికి బోయి అడిగింది

599

తప్పె.... గదానికే అని తాతముల్లె తిన్నట్టు లోపటేత్తడట- ఎయ్యనియ్యి- నీతల్లి.... అందరిని గొంటబొయి తానాలేత్తె ఆన్నే ఉంటం-" అంజిగాడు ఇసారాలు ఒకకొలిక్కి రాక తెరిసిన కండ్లు తెరిసిపెట్టి సూత్తండు.

అంజిగాని పెండ్లాం సత్తెమ్మ పిల్లకు తలకంటుకుంట గలుమల కూకున్నది-

"గిట్ల అధాతుగ పొమ్మంటే ఏడబోతం- గీ భూమంత పుట్టంగ భుజానేసు కచ్చిండా? అంతలావు గీన్నే అని ఘోరి కట్టిచ్చుకుంటనంటే మన కేన్నున్న జాగా సూపెట్టు మనుండిరి- సాగత్తే సగం రాజ్జెం నాదేననేటట్టున్నది."

"అళ్ళదే రాజ్జెం మనదేమున్నది కయికిలి గాళ్ళం...."

"గట్లనుకుంట ఎల్లెలుకల సాపుకొని పంటె రేపోమాపో బోడిబొక్క లవతల పారేత్తడు...."

"మరేం జెయ్యమంటవే? కయికి లిడిసిపెట్టుకొని కచ్చేర్లపొంట పుచ్చిన కుక్క లోలె దిగ్గనే తిర్గితిమి."

"అఁ మాతిరిగిండ్రు జబ్బలు జారేసుకొని...."

అంజిగాడు అధాతుగ గడంచల లేసికూసున్నడు-

"మరి నువ్వే సెప్పే ఏంజెయ్యమంటవో సెప్పు? అని తలకాయ కోసుక రావన్నా? అదన్న సేత్తె మంచిగుంటది...."

"అడుబోతె ఆని కొడుకత్తడు- వోయబ్బో గంతలావు మొగోల్లయితే గయినే గిట్ల సెల్లిచ్చుకోడు- మీ దగ్గెర దమ్ముల్ లేవనేకదా!...."

దమ్ముల్లేవన్నందుకు అంజిగాన్కి సర్రున కోపమచ్చింది.

"నీయక్క ఝాడిచ్చి పక్కలతంతే...." తన్నబోయిండు.

"సాల్లే సంబడం.... ఆడిదాన్ని గొట్టకుంటే ఇది మీసం కాదన్నడట ఎనక ఎవడో? ఆడిదాని మీన ఎగురకుంటె ఇంకెపల మీనెగురుతవ్? మాదండి మొగోని వైతివి...."

అంజి గాడెందుకో తన్నలేదు- మల్ల కోపంపోలేదు- పండ్లు పిండిబిడ పటపట కొరుక్కుంట అకిట్ల ఊరాధి ఊరునోలె- ధరినీ కుమారునోలె అంతెత్తు నిలుసున్నడు- చేతులు అట్టిగనే రాసుకున్నడు.... ఎవల్నన్న కొట్టందీ ఎటూ పాలుపోనట్టుగున్నది.

సత్తెమ్మకు ఎదురుంగ అంతెత్తు నిలుసున్న కొత్తగోడ కన్పిచ్చింది.

"సేతులు లావు తీపుకంమీనుంటే గ గోడను గుద్దుపో...." అన్నది సత్తెమ్మ.

అంజిగాడు గుడిసెల జొరబడి నిచ్చెంగనే గడ్డపార తెచ్చిండు– గడ్డపార సూసె టాల్లకు సత్తెమ్మకు మతిపోయింది.

"ఏందా ఉరుకులాట– గ గోడ కూలగొడ్తె ఆడుంచుతడా? దున్నపోతు ఈనిం దంటె దొడ్లె గట్టెయ్యమన్నట్టున్నది ఎవారం. సాలు సాలు సక్కదనం– ఎవలన్న సూత్తే నవ్విపోతరు...."

"నీయక్క– అయ్యిందయ్యింది– ఏదైతె అదే అయితది" అనుకుంట గోడకెల్లి నడిచిండు– గడ్డపారెత్తి ఎందుకనో మల్ల దించిండు.

సరసర రాములు గుడిసెల జొచ్చిండు– రాములు, అంజిగాడు అందరిని కుప్ప జేసిండ్రు....

అప్పటి కప్పుడే అంత కుప్పకూడి ఎనకకు ముంగటికి ఊగిసలాడి ఆఖరుకు పిలగండ్లు, ఆడోల్లు, ముసలి ముతకోల్లు పార, గడ్డపార ఏద్దొరికితె అదందుకొని పెఢీ పెఢీన గోడను గుద్దిండ్రు.

గోడ కూలిపోయింది....

## 3

అపెన్క జరుగాల్సింది జరిగింది. రావాల్సినోల్లచ్చిండ్రు. కిట్నారావు దొర గోడను కూలోల్లు కూలగొట్టిండ్రు గన్క పోలీసోల్లచ్చిండ్రు. మొగోల్లను పోలీసు ఠానాకు పట్టుక పోయిండ్రు– ఆడ జరుగవలసిన తంతు జరిగిపోయింది. అమీను ఏస్టచ్చేదనుక అళ్ళను కొట్టిండు– కొట్టిన తిట్టినా భయపెట్టినా బుదురకిచ్చినా "గోడ సంగతే మా కెరుకలే– మా భయంల మేము సత్తన్నం ఎప్పుడెల్లగొడ్తడో అని...." అన్నరు.

కేసు అదాలతుకు నడిసింది– ఉండటాన్కి హాలతు లేనోల్లు అదాలతెంట తిరి గిండ్రు– అర్నెల్లు గడిసిపోయినయ్. అర్నెల్లల్ల గోడ ఇటిక ముక్కలు సుత పొడి పొడైనయ్.... పోరగండ్లు జేసినపనది. గవాయిల కోసం ఎదురు సూసింది అదాలతు– దొంగ గవాయిలు కేడి రాఘవులు, కావాల్సినప్పుడు గవాగపొయి బతికే సిరిహరిరావు అదాలతుల గోడ కూలగొట్టంగ కండ్లార సూసినట్టుగ చెప్పిండ్రు.... పీరుసాహెబు గడ్డం పోశడు ఇంకా ఆరుగురు అర్నెల్లు; అంజిగాడు మరేదో నక్సలేటు కేసులున్నట్టుగ

601

# ఆకలి తీర్మానం

ఎన్నార్ 'భోలా'

నా పేరేదైతేంది బొందవొ్వ బొక్కలవొ్వ గని- వొరంగల్లు కాశిబుగ్గల యిద్దరు పొల్లగాల్ల యెంటేసుకొని బీడీల కార్కాన్ల పస్జేత్త- అయితె బొందెను నాకు దెల్వ శదుగుత । మన రాజ్జెంల వున్నోల్లు లేనోల్లు అని లేకుంట అందరు ఒక్కతీర్గ సమానంగ బత్కేటానికి గౌరుమెంటు గట్టిగ పన్జేత్తాందని పెద్దపెద్ద నాయకులు టేజీలెక్కి చెప్పుతరు- గంత పెద్దమాట లెందుకు గని గీయింత గి కూలోల్లన్న ఒక్కతీర్గ లేకుంట మరి గి సట్టాలేమొ గిట్ల జేసింద్రు ?

గదె మా బీడీలు పని జేసెటోల్లకు గౌరుమెంటోల్లు కూలి రేట్లు అదేందో మంచిగంటరవ్వ : మినిమం వేజెసు[1] జేసింద్రట గద- అయితె, దాంట్లె పట్నంల జేత్తె వొగరేటు, పల్లెల్లజేత్తె వొగరేటు, ఇంట్లజేత్తె వొగరేటు, బయిటజేత్తె వోరేటా? గిదేందొ నాకేం సంవుజయితలేదు- అవ్వ ! గిట్లుంటద యెక్కన్న. అదిగాదు- యెవలన్న పదిరూపాలు దొంగతనం జేసిండ్లనుకుంటాం ? అయితె, పది రూపాయిల దొంగతనానికి సిచ్చె వుంటదా, లేకపోతె ఇంట్లజేత్తె వోతీరు సిచ్చె, బయిటజేత్తె వోతీరు సిచ్చె, పట్నంలజేత్తె వోతీరు సిచ్చె, పల్లెలజేత్తె యింకోతీరు సిచ్చెనా ? గిన్ని తీర్లుంటద ! గిన్నితీర్ల ?

అదిగాదు- యెక్కడ జేసినా గవ్వే బీడీలుగద ! గిద్దెయ్యిబట్టె మమ్ముల పిల్ల సేట్లు సకుల గోసపెడ్తాంద్రి. యేంవయిన యిండ్లల్లకే యిస్తం ! గట్లయితె సెలుప

1. మినిమమ్ వేజెస్ (కనీస జీతాలు)

అనుమానం మీన ఎన్నేండ్లో ఎరికలేకుంట జేలుకు పోయేటట్టుగ, కిట్నారావు తడుపాల్సిన కాడ తడిపి జేలుకు తోలి "పీడ ఇరుగుడైందని" సేతులు దులుపుకున్నడు.

రాములు మాత్రిం ఎవలకు జాడా పత్తా దొరుకకుంట పోయిండు.

కిట్నారావుకు పొద్దుగూకిందంటే రక్తపుపోటు పెరుగతది- గుండె దడదడలాడ్తది.... లంజకొడుకులు ఏ అపరాత్రిచ్చి గొంతుకోసుకపోతరో ? పదారిగోడమీన గాజు పెంకలు పెట్టిచ్చిండు.... కుక్కల్ని కొన్నడు.

కిట్నారావు కార్ల పోతంటే, పోరగండ్లు ఎక్కిరిత్తరు- ఎవడో రాయిసిరి ఉరుకుతడు.



కట్టాల్సిన కార్ఖానా ఎందుకనో ఆగిపోయింది....